| Question Paper Booklet Number (Candidate to enter and bubble this number in the OMR Answer Sheet) | Signature of the invigilator (to be obtained by the candidate) | Hall Ticket Number (To be filled by the candidate below) |
|---|---|---|
| | | |

**R**

*Duration :* ***150*** *Minutes* *Max. Marks :* ***150***

## INSTRUCTIONS TO CANDIDATES

1. CANDIDATE SHOULD READ ALL THE INSTRUCTIONS PRINTED ON THE QUESTION PAPER BOOKLET BEFORE STARTING TO ANSWER.
2. Candidate shall write the Hall Ticket Number in the box provided on this Question Paper Booklet before opening the SEAL.
3. Candidate should not open the Question Paper Booklet SEAL, until the indication is given by the invigilator to start answering.
4. On opening the Question Paper Booklet SEAL and before entering the Question Paper Booklet Number on the OMR Answer Sheet ensure that the Question Paper Booklet contains all the 150 multiple choice questions printed on it. If there are any defects like missing papers, missing questions, improper print, please ask the invigilator for replacement of the Question Paper Booklet immediately.
5. Only after satisfying that the Question Paper Booklet is in full shape, the candidate shall enter the Question Paper Booklet Number on the OMR Answer Sheet.
6. Each question is followed by 4 choices : (1), (2), (3) and (4). Candidate has to select only one answer choice and darken the appropriate circle for that question in the OMR Answer Sheet. If more than one circle is darkened for any question, it will be considered as invalid.
7. Candidate has to obtain the signature of the invigilator in the appropriate box provided on the Question Paper Booklet.
8. Rough work should be done only in the space provided for that purpose in the Question Paper Booklet. No other loose sheet of paper will be allowed into the Examination hall.
9. Do not mark answer choices on the Question Paper Booklet. The digital copy of each candidate's answered OMR Answer Sheet will be made available in the candidate's login in due course.
10. The Question Paper Booklet is printed bilingually. viz., English/Telugu or English/Urdu. In case of any discrepancy between English and Telugu or between English and Urdu versions, English version shall be treated as final. If appropriate word for any English word is not found in Telugu or Urdu, it would be transliterated.
11. Candidate should not leave the Examination hall until the completion of the examination time.
12. Candidate should not leave the Examination hall without giving the biometric attendance. If any candidate does not give his/her biometric attendance, his/her OMR Answer Sheet would not be evaluated.
13. Before leaving the Examination hall, the candidate should hand over the OMR Answer Sheet to the invigilator failing which Criminal Prosecution will be initiated as per law, besides rejecting the candidature for this examination.
14. Candidates are permitted to take away the Question Paper Booklet with them after completion of the examination and it should be preserved till the declaration of results.

## అభ్యర్థులకు సూచనలు

1. అభ్యర్థులు సమాధానాలను గుర్తించి వృత్తాలను నింపే ముందే ప్రశ్నాపత్రం లోని సూచనలన్నిటిని తప్పనిసరిగా చదువవలెను.
2. అభ్యర్థులు తమ హాల్ టికెట్ సంఖ్యను ప్రశ్నపత్రము పై నిర్దేశిత స్థలములో సీల్ తెరవకముందే పూరించవలెను.
3. అభ్యర్థులు సీలు చేయబడిన ప్రశ్నాపత్రాలను ఇన్విజిలేటర్ ఆదేశాలు జారీ చేయునంత వరకు తెరవకూడదు.
4. ప్రశ్నపత్రము యొక్క సీల్ తొలగించిన వెంటనే మరియు OMR సమాధాన పత్రములో ప్రశ్నాపత్రం నెంబర్ ను నింపకముందే అందులోని 150 ప్రశ్నలు, వాటికిచ్చిన ఇచ్చికాలు అన్నీ సరిగ్గా ముద్రింపబడ్డాయో లేదో జాగ్రత్తగా పరిశీలించండి. ఏవైనా పేజీలు లేకపోయినా లేదా సరిగా ముద్రింపబడకపోయినా వెంటనే ఇన్విజిలేటర్ ను సంప్రదించి మరియొక ప్రశ్నపత్రాన్ని పొందగలరు.
5. ప్రశ్నపత్రము లోని అన్ని పేజీలు పూర్తిగా మరియు సరిగా ఉన్నవని నిర్ధారించుకున్న తరువాతే OMR సమాధాన పత్రము నందు నిర్దేశించిన స్థలములో ప్రశ్నపత్రము యొక్క బుక్ లెట్ సంఖ్య పూరించవలెను.
6. ప్రతి ప్రశ్నకు నాలుగు ఐచ్ఛికాలు అనగా (1), (2), (3) మరియు (4) ఇవ్వబడ్డాయి. అందులో ఒక సమాధానమును మాత్రమే OMR సమాధాన పత్రములో ఎన్నుకొని దానికి సంబంధించిన వృత్తాన్ని మాత్రమే నింపవలెను. ఒక ప్రశ్నకు ఒకటికంటే ఎక్కువ వృత్తాలను నింపినచో ఆ ప్రశ్న చెల్లనిదిగా పరిగణించబడుతుంది.
7. ప్రశ్నపత్రము పై నిర్దేశింపబడిన స్థలములో ఇన్విజిలేటర్ సంతకము పొందవలెను.
8. ప్రశ్నపత్రము లో నిర్దేశింపబడిన స్థలమును మాత్రమే చిత్తు పని (rough work) కొరకు ఉపయోగించవలెను. పరీక్షా గదిలోకి విడి కాగితములను అనుమతించబడవు.
9. సమాధాన ఐచ్ఛికాలను ప్రశ్నాపత్రము పై గుర్తు పెట్టడం అనుమతించబడదు. పరీక్షకు హాజరైన ప్రతి అభ్యర్థి OMR సమాధాన పత్రము యొక్క డిజిటల్ స్కాన్ కాపీని అభ్యర్థి లాగిన్ లో తగిన సమయంలో అందుబాటులో ఉంచబడును.
10. ప్రశ్న పత్రము రెండు భాషలలో (ఇంగ్లీష్/తెలుగు, ఇంగ్లీష్/ఉర్దూ) ముద్రింపబడినది. ప్రశ్నాపత్రము నందు ఇంగ్లీష్‌వర్షన్ మరియు తెలుగు/ఉర్దూవర్షన్‌ల మధ్య ఏదైనా వ్యత్యాసం ఉంటే, ఇంగ్లీష్‌వర్షన్‌లో ఉన్నదే సరియైనది గా పరిగణించబడుతుంది. ఏదైనా ఇంగ్లీష్ పదానికి సరైన తెలుగు లేదా ఉర్దూ పదము లేనిచో, ఇంగ్లీష్ పదమునే తెలుగు/ఉర్దూ లలో వ్రాయబడును.
11. పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థి పరీక్ష గదిని విడిచి వెళ్ళుటానికి అనుమతించబడదు.
12. బయోమెట్రిక్ అటెండెన్స్ ఇవ్వకుండా అభ్యర్థి పరీక్షా గదిని వదిలి వెళ్ళడానికి అనుమతించబడదు. ఒకవేళ అలా వెళ్ళినట్లయితే OMR సమాధాన పత్రము మూల్యాంకనం చేయబడదు.
13. అభ్యర్థులు తప్పనిసరిగా OMR సమాధాన పత్రమును తిరిగి ఇచ్చివేయవలెను లేనిచో క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేయడం తో పాటు అభ్యర్థి యొక్క అభ్యర్థిత్వం రద్దు చేయబడును.
14. పరీక్ష అనంతరం ప్రశ్నా పత్రాన్ని అభ్యర్థులు తమ వెంట తీసుకొని వెళ్ళవచ్చు. పరీక్ష ఫలితాలను వెల్లడించేవరకు తమ వద్ద ప్రశ్న పత్రాన్ని భద్ర పరచు కోవలెను.

ABHYAS IAS ACADEMY Basics to Brilliance

1. Which of the following statements is/are correct in relation to the infant and neonatal mortality rates in India as per the National Family Health Survey (NFHS)–5 (2019–21) ?
A. Infant mortality rate (IMR) decreased when compared to National Family Health Survey (NFHS) – 4 (2015–16).
B. Neonatal mortality rate (NNMR) decreased when compared to NFHS – 4 (2015–16).
Choose the correct answer :
(1) A only (2) B only (3) Both A and B (4) Neither A nor B
జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (NFHS)–5 (2019–21) ప్రకారం శిశు మరియు నవజాత శిశు మరణాల రేట్లకు సంబంధించి కింది వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనది/వి ?
A. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (NFHS) – 4 (2015–16) తో పోల్చినప్పుడు శిశు మరణాల రేటు (IMR) తగ్గింది.
B. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (NFHS) – 4 (2015–16) తో పోల్చినప్పుడు నవజాత శిశు మరణాల రేటు (NNMR) తగ్గింది.
సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :
(1) A మాత్రమే (2) B మాత్రమే (3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

2. Which of the following statements are true in relation to India's population ?
A. Sex ratio of population is expressed as number of females per 1000 males.
B. If sex ratio of population is more than thousand, it is called unfavourable sex ratio.
C. The sex ratio of population in India in 2011 was less than 1000.
Choose the correct answer :
(1) A and B only (2) A and C only
(3) B and C only (4) A, B and C
భారతదేశ జనాభాకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?
A. ప్రతి 1000 మంది పురుషులకు ఉన్న స్త్రీల సంఖ్య రూపంలో జనాభా లింగ నిష్పత్తి (sex ratio) ని తెలియజేస్తారు.
B. జనాభా లింగ నిష్పత్తి వెయ్యి కంటే ఎక్కువగా ఉంటే, దానిని ప్రతికూల లింగ నిష్పత్తి అంటారు.
C. 2011 లో భారతదేశ జనాభా లింగ నిష్పత్తి 1000 కంటే తక్కువగా ఉంది.
సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :
(1) A మరియు B మాత్రమే (2) A మరియు C మాత్రమే
(3) B మరియు C మాత్రమే (4) A, B మరియు C

3. In which of the following years was the National Population Policy announced in India ?
(1) 2014 (2) 2016 (3) 2000 (4) 2020
భారతదేశంలో జాతీయ జనాభా విధానాన్ని కింది వాటిలో ఏ సంవత్సరంలో ప్రకటించారు ?
(1) 2014 (2) 2016 (3) 2000 (4) 2020

ABHYAS IAS ACADEMY Basics to Brilliance

4. The total fertility rate (TFR) in India during 2015–16 as per the National Family Health Survey (NFHS)–4 was nearly :
(1) 1·6 (2) 1·9 (3) 2·2 (4) 2·5
జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (NFHS) – 4 ప్రకారం 2015–16 లో భారతదేశంలో మొత్తం సంతానోత్పత్తి రేటు (TFR) దాదాపు :
(1) 1·6 (2) 1·9 (3) 2·2 (4) 2·5

5. Which of the following statements is/are true in relation to crude death rate (CDR) of India's population ?
A. During 2014–19, the crude death rate was less than 7.
B. During 2006–11, the crude death rate was more than 7.
Choose the correct answer :
(1) A only (2) B only (3) Both A and B (4) Neither A nor B
భారతదేశ జనాభా యొక్క ముతక (crude) మరణాల రేటు (CDR) కు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?
A. 2014–19 మధ్య ముతక మరణాల రేటు 7 కంటే తక్కువగా ఉంది.
B. 2006–11 మధ్య ముతక మరణాల రేటు 7 కంటే ఎక్కువగా ఉంది.
సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :
(1) A మాత్రమే (2) B మాత్రమే (3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

6. The rate of natural population growth in India had been steadily declining since the early 1980s, despite an increase in absolute number of population, owing to :

(1) The falling of birth rate was faster than death rate.

(2) The falling of birth rate was slower than death rate.

(3) The increase of birth rate was faster than death rate.

(4) The increase of birth rate and death rate was almost same.

జనాభా సంఖ్యలో పెరుగుదల ఉన్నప్పటికీ, 1980ల ప్రారంభం నుండి భారతదేశంలో సహజ జనాభా పెరుగుదల రేటు క్రమంగా తగ్గుతూ వచ్చింది. అందుకు గల కారణం ఏమంటే :

(1) మరణాల రేటు కంటే వేగంగా జననాల రేటు తగ్గడం.

(2) మరణాల రేటు కంటే నెమ్మదిగా జననాల రేటు తగ్గడం.

(3) మరణాల రేటు కంటే వేగంగా జననాల రేటు పెరగడం.

(4) జననాల రేటు, మరణాల రేటు దాదాపు ఒకే విధంగా ఉండడం.

7. Which of the following schemes are implemented in India to reduce population growth ?

A. Accredited Social Health Activist (ASHA) scheme

B. Scheme for provision of Pregnancy Testing Kits

C. Mission Parivar Vikas

D. Clinical Outreach Teams (COT) scheme

Choose the correct answer :

(1) A and C only (2) B and D only

(3) A, C and D only (4) A, B, C and D

భారతదేశంలో జనాభా పెరుగుదలను తగ్గించడానికి క్రింది పథకాలలో ఏవి అమలు చేయబడ్డాయి ?

A. గుర్తింపు పొందిన సామాజిక ఆరోగ్య కార్యకర్త పథకం (ASHA పథకం)

B. గర్భ పరీక్ష కిట్‌ల ఏర్పాటు పథకం

C. మిషన్ పరివార్ వికాస్

D. క్లినికల్ ఔట్రీచ్ టీమ్స్ (COT) పథకం

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A మరియు C మాత్రమే (2) B మరియు D మాత్రమే

(3) A, C మరియు D మాత్రమే (4) A, B, C మరియు D

ABHYAS IAS ACADEMY Basics to Brilliance

8. Arrange the following states in descending order based on their population in 2011 (as per Census 2011) :

A. Bihar B. Tamil Nadu C. Maharashtra

D. Uttar Pradesh E. Karnataka

Choose the correct answer :

(1) A, B, D, C, E (2) D, B, C, A, E

(3) E, C, D, B, A (4) D, C, A, B, E

2011 లో ఆయా రాష్ట్రాల జనాభా (2011 జనాభా లెక్కల ప్రకారం) ఆధారంగా క్రింది రాష్ట్రాలను అవరోహణా క్రమంలో అమర్చుము :

A. బీహార్ B. తమిళనాడు C. మహారాష్ట్ర

D. ఉత్తర ప్రదేశ్ E. కర్ణాటక

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A, B, D, C, E (2) D, B, C, A, E

(3) E, C, D, B, A (4) D, C, A, B, E

**9.** Match the following demographic indicators of India with their rates :

| | *Demographic indicator* | | *Rate* |
|---|---|---|---|
| A. | Infant Mortality Rate in 2020 | I. | 23·7 |
| B. | Birth Rate in 2020 | II. | 6·0 |
| C. | Death Rate in 2020 | III. | 28·0 |
| | | IV. | 19·5 |

Choose the correct answer :

(1) A-II; B-I; C-III
(2) A-IV; B-II; C-I
(3) A-III; B-I; C-II
(4) A-III; B-IV; C-II

క్రింది భారతదేశ జనాభాపరమైన సూచీలను వాటి రేట్లతో జతపరచుము :

| | *జనాభాపరమైన సూచీ* | | *రేటు* |
|---|---|---|---|
| A. | 2020 లో శిశు మరణాల రేటు | I. | 23·7 |
| B. | 2020 లో జననాల రేటు | II. | 6·0 |
| C. | 2020 లో మరణాల రేటు | III. | 28·0 |
| | | IV. | 19·5 |

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A-II; B-I; C-III
(2) A-IV; B-II; C-I
(3) A-III; B-I; C-II
(4) A-III; B-IV; C-II

**10.** As per 2011 population census, match the following states with their respective population :

| | *Name of the State* | | *Population (in lakhs) (approximately)* |
|---|---|---|---|
| A. | Nagaland | I. | 30 |
| B. | Arunachal Pradesh | II. | 11 |
| C. | Mizoram | III. | 20 |
| D. | Meghalaya | IV. | 14 |

Choose the correct answer :

(1) A-II; B-I; C-IV; D-III
(2) A-IV; B-III; C-I; D-II
(3) A-III; B-IV; C-II; D-I
(4) A-I; B-II; C-III; D-IV

2011 జనాభా లెక్కల ప్రకారం, క్రింది రాష్ట్రాలను వాటి జనాభాతో జతపర్చుము :

| | *రాష్ట్రం పేరు* | | *జనాభా (లక్షల్లో) (సుమారుగా)* |
|---|---|---|---|
| A. | నాగాలాండ్ | I. | 30 |
| B. | అరుణాచల్ ప్రదేశ్ | II. | 11 |
| C. | మిజోరామ్ | III. | 20 |
| D. | మేఘాలయ | IV. | 14 |

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A-II; B-I; C-IV; D-III
(2) A-IV; B-III; C-I; D-II
(3) A-III; B-IV; C-II; D-I
(4) A-I; B-II; C-III; D-IV

**11.** In the national income accounting concepts, any excess of tax revenue over government spending is called :

(1) Public goods
(2) Public deficit
(3) Public saving
(4) Public expenditure

జాతీయాదాయ అకౌంటింగ్ భావనలలో, ప్రభుత్వ వ్యయం కంటే అధికంగా ఉన్న పన్ను రాబడిని ఏమని పిలుస్తారు ?

(1) పబ్లిక్ వస్తువులు
(2) ప్రభుత్వ లోటు
(3) ప్రభుత్వ పొదుపు
(4) ప్రభుత్వ వ్యయం

ABHYAS IAS ACADEMY

12. Which of the following is ***not*** a component of total demand for domestic income/output ?

(1) Consumption spending by households

(2) Investment spending by business firms

(3) Government purchases of goods and services

(4) Net borrowings from other countries

క్రింది వాటిలో ఏది దేశీయ ఆదాయం/ఉత్పత్తి యొక్క మొత్తం దేశీయ డిమాండ్ లో ఒక భాగం ***కాదు*** ?

(1) కుటుంబాల వినియోగ వ్యయం

(2) వ్యాపార సంస్థల పెట్టుబడి వ్యయం

(3) ప్రభుత్వం యొక్క వస్తువులు మరియు సేవల కొనుగోళ్లు

(4) ఇతర దేశాల నుండి నికర ఋణాలు

13. What is the term used in national income accounting when depreciation charges are deducted from a country's Gross Domestic Product ?

(1) Net National Product (2) Net Domestic Product

(3) Real Net Domestic Product (4) National Income at constant prices

దేశం యొక్క స్థూల దేశీయోత్పత్తిలో నుండి తరుగుదలను తీసివేయగా మిగిలిన దానిని జాతీయాదాయ అకౌంటింగులో ఏమని పిలుస్తారు ?

(1) నికర జాతీయ ఉత్పత్తి (2) నికర దేశీయ ఉత్పత్తి

(3) వాస్తవిక నికర దేశీయ ఉత్పత్తి (4) స్థిర (నిలకడ) ధరలలో జాతీయ ఆదాయం

14. Which of the following statements is/are true in relation to the concepts of personal and disposable incomes ?

A. The consumption expenditure + savings of an individual is equal to disposable income of an individual.

B. If the personal taxes are added to disposable income of an individual, we get personal income.

Choose the correct answer :

(1) A only (2) B only (3) Both A and B (4) Neither A nor B

వ్యక్తిగత మరియు వ్యయార్హ ఆదాయ భావనలకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?

A. ఒక వ్యక్తి యొక్క వినియోగ వ్యయం + పొదుపు ఆ వ్యక్తి యొక్క వ్యయార్హ ఆదాయానికి సమానం.

B. వ్యక్తిగత పన్నులను ఒక వ్యక్తి యొక్క వ్యయార్హ ఆదాయానికి జోడిస్తే, మనకు వ్యక్తిగత ఆదాయం వస్తుంది.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A మాత్రమే (2) B మాత్రమే (3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

15. Who were the chairman and members of the National Income Committee set up in 1949 by the Government of India ?

(1) V.K.R.V. Rao as the chairman and P.C. Mahalanobis and D.R. Gadgil as the members.

(2) P.C. Mahalanobis as the chairman and D.R. Gadgil and V.K.R.V. Rao as the members.

(3) D.R. Gadgil as the chairman and Dadabhai Naoroji and P.C. Mahalanobis as the members.

(4) Dadabhai Naoroji as the chairman and V.K.R.V. Rao and P.C. Mahalanobis as the members.

1949 లో భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాతీయ ఆదాయ కమిటీ యొక్క ఛైర్మన్ మరియు సభ్యులు ఎవరు ?

(1) ఛైర్మన్ గా వి.కె.ఆర్.వి. రావ్ మరియు సభ్యులుగా పి.సి. మహలనోబిస్ మరియు డి.ఆర్. గాడ్గిల్.

(2) ఛైర్మన్ గా పి.సి. మహలనోబిస్ మరియు సభ్యులుగా డి.ఆర్. గాడ్గిల్ మరియు వి.కె.ఆర్.వి. రావ్.

(3) ఛైర్మన్ గా డి.ఆర్. గాడ్గిల్ మరియు సభ్యులుగా దాదాభాయి నౌరోజీ మరియు పి.సి. మహలనోబిస్.

(4) ఛైర్మన్ గా దాదాభాయి నౌరోజీ మరియు సభ్యులుగా వి.కె.ఆర్.వి. రావ్ మరియు పి.సి. మహలనోబిస్.

ABHYAS IAS ACADEMY Basics to Brilliance

16. Which of the following statements are true in relation to national income in India ?

A. The first official estimates of national income were prepared by the Ministry of Statistics, Programme Implementation.

B. The first official estimates of national income were prepared with base year 1948–49 at constant prices.

C. The estimates of national income published in 1956 were known as the conventional series.

D. National income under the title conventional series was published till 1976.

Choose the correct answer :

(1) A, B and C only (2) B and C only

(3) A and D only (4) A, C and D only

భారతదేశ జాతీయాదాయానికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?

A. మొట్ట మొదటి జాతీయాదాయ అంచనాలను గణాంక, పథకాల అమలు మంత్రిత్వ శాఖ తయారు చేసింది.

B. మొట్ట మొదటి అధికారిక జాతీయాదాయ అంచనాలను 1948–49 ఆధార సంవత్సరంతో తయారు చేశారు.

C. 1956 లో ప్రచురించిన జాతీయాదాయ అంచనాలను సంప్రదాయ శ్రేణి (conventional series) అని పిలుస్తారు.

D. సంప్రదాయ శ్రేణి పేరుతో జాతీయాదాయాన్ని 1976వ సంవత్సరం వరకు ప్రచురించటం జరిగింది.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A, B మరియు C మాత్రమే (2) B మరియు C మాత్రమే

(3) A మరియు D మాత్రమే (4) A, C మరియు D మాత్రమే

17. As per the second advance estimate of national income 2022–23 released by the Ministry of Statistics and Programme Implementation of India, arrange the following years in ascending order based on the share of agriculture and allied sectors in gross value added (at current prices) in each year :

A. 2020–21 B. 2021–22 C. 2022–23

Choose the correct answer :

(1) C, A, B (2) B, C, A (3) C, B, A (4) A, C, B

భారత ప్రభుత్వ గణాంక మరియు పథకాల అమలు మంత్రిత్వ శాఖ విడుదల చేసిన రెండవ ముందస్తు జాతీయాదాయ అంచనాలు, 2022–23 ప్రకారం, క్రింది సంవత్సరాల స్థూల విలువ మదింపులో వ్యవసాయ మరియు అనుబంధ రంగాల వాటా (ప్రస్తుత ధరలలో) ఆధారంగా క్రింది సంవత్సరాలను ఆరోహణా క్రమంలో అమర్చుము :

A. 2020–21 B. 2021–22 C. 2022–23

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) C, A, B (2) B, C, A (3) C, B, A (4) A, C, B

18. Arrange the following states in descending order based on per capita net state domestic product of these states (in rupees at current prices 2011–12 series) in the year 2020–21 :

A. Maharashtra B. Gujarat C. Telangana D. Andhra Pradesh

Choose the correct answer :

(1) A, B, D, C (2) C, A, B, D (3) B, D, A, C (4) C, B, A, D

క్రింది రాష్ట్రాలను 2020–21 లో ఆ రాష్ట్రాల తలసరి నికర రాష్ట్ర దేశీయోత్పత్తి (రూపాయలలో మరియు ప్రస్తుత ధరలలో 2011–12 శ్రేణి) ఆధారంగా అవరోహణా క్రమంలో అమర్చుము :

A. మహారాష్ట్ర B. గుజరాత్ C. తెలంగాణ D. ఆంధ్ర ప్రదేశ్

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A, B, D, C (2) C, A, B, D (3) B, D, A, C (4) C, B, A, D

ABHYAS IAS ACADEMY Basics to Brilliance

**19.** Match the following List-I with List-II :

| *List-I* | | *List-II* | |
|---|---|---|---|
| A. | Gross National Product at market prices | I. | Net Domestic Product at market prices + Depreciation |
| B. | Net National Product at market prices | II. | Gross Domestic Product at market prices – Depreciation |
| C. | Gross Domestic Product at market prices | III. | Net National Product at factor cost + Indirect taxes – Subsidies |
| | | IV. | Net National Product at market prices + Depreciation |

Choose the correct answer :

(1) A-III; B-I; C-II (2) A-IV; B-III; C-I (3) A-II; B-IV; C-III (4) A-I; B-II; C-IV

క్రింది లిస్ట్-I లోని అంశాలను లిస్ట్-II లోని అంశాలతో జతపరచుము :

| *లిస్ట్-I* | | *లిస్ట్-II* | |
|---|---|---|---|
| A. | మార్కెట్ ధరలలో స్థూల జాతీయోత్పత్తి | I. | మార్కెట్ ధరలలో నికర దేశీయోత్పత్తి + తరుగుదల |
| B. | మార్కెట్ ధరలలో నికర జాతీయోత్పత్తి | II. | మార్కెట్ ధరలలో స్థూల దేశీయోత్పత్తి – తరుగుదల |
| C. | మార్కెట్ ధరలలో స్థూల దేశీయోత్పత్తి | III. | ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా నికర జాతీయోత్పత్తి + పరోక్ష పన్నులు – సబ్సిడీలు |
| | | IV. | మార్కెట్ ధరలలో నికర జాతీయోత్పత్తి + తరుగుదల |

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A-III; B-I; C-II (2) A-IV; B-III; C-I (3) A-II; B-IV; C-III (4) A-I; B-II; C-IV

**20.** Which of the following statements is/are true in relation to national income ?

A. National income calculated with a base year is known as national income at constant prices.
B. National income estimated at current prices is not inclusive of price changes.
C. During war period, national income is estimated at future prices also.
D. National income divided by total population gives personal income.

Choose the correct answer :

(1) B and C only (2) A only (3) A and D only (4) C and D only

జాతీయాదాయానికి సంబంధించిన క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?

A. ఆధార సంవత్సరంతో అంచనా వేసిన జాతీయాదాయాన్ని స్థిర ధరలలో జాతీయాదాయం అంటారు.
B. ప్రస్తుత ధరలలో అంచనా వేసిన జాతీయాదాయం, ధరలో వచ్చే మార్పులను పరిగణనలోకి తీసుకోదు (not inclusive).
C. యుద్ధ కాలంలో జాతీయాదాయాన్ని భవిష్యత్ ధరలలో కూడా అంచనా వేస్తారు.
D. జాతీయాదాయాన్ని మొత్తం జనాభాతో భాగిస్తే వ్యక్తిగత (వైయక్తిక) ఆదాయం వస్తుంది.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) B మరియు C మాత్రమే (2) A మాత్రమే (3) A మరియు D మాత్రమే (4) C మరియు D మాత్రమే

**21.** Which of the following is ***not*** the primary goal of the Indian Government's Minimum Support Price Policy, which has been fixed at an incentive level ?

(1) To induce more investment by the farmers in the farm sector.
(2) To enable the poor to buy foodgrains at very low prices.
(3) To motivate farmers to adopt improved crop production technologies.
(4) To enhance production, thereby increasing farmers' income.

క్రింది వాటిలో ఏది ప్రోత్సాహక స్థాయిలో నిర్ణయించిన భారత ప్రభుత్వ కనీస మద్దతు ధర విధానం యొక్క ప్రాథమిక లక్ష్యం (goal) ***కాదు*** ?

(1) వ్యవసాయ రంగంలో కర్షకులు ఎక్కువ పెట్టుబడి పెట్టే విధంగా ప్రేరేపించటం.
(2) అతి తక్కువ ధరల వద్ద పేదలు ఆహార ధాన్యాలను కొనుగోలు చేసేటట్లు చూడటం.
(3) మెరుగైన పంట ఉత్పత్తి సాంకేతికతను కర్షకులు వాడే విధంగా ప్రేరేపించటం.
(4) ఉత్పత్తిని పెంచటం, తద్వారా కర్షకుల ఆదాయాన్ని పెంచటం.

**22.** As per the final estimates of production of major crops during 2022–23 in India, arrange the following crops in descending order based on estimated production of the given crops :

A. Pulses
B. Oilseeds
C. Maize
D. Coarse cereals

Choose the correct answer :

(1) D, C, A, B
(2) C, B, A, D
(3) D, B, C, A
(4) B, D, C, A

భారతదేశంలో 2022–23 లో ప్రధాన పంటల ఉత్పత్తి యొక్క తుది అంచనాల ప్రకారం, క్రింది పంటలను ప్రతి పంట యొక్క ఉత్పత్తి ఆధారంగా అవరోహణా క్రమంలో అమర్చుము :

A. పప్పు ధాన్యాలు
B. నూనె గింజలు
C. మొక్కజొన్నలు
D. ముతక తృణధాన్యాలు

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) D, C, A, B
(2) C, B, A, D
(3) D, B, C, A
(4) B, D, C, A

**23.** In India, the total foodgrains production (in lakh metric tonnes) in 2023–24 (second advance estimates) in kharif season was estimated at about :

(1) 1481
(2) 1586
(3) 1542
(4) 1508

భారతదేశంలో 2023–24 (రెండవ ముందస్తు అంచనాలు) ఖరీఫ్ సీజనులో అంచనా వేయబడిన మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తి (లక్ష మెట్రిక్ టన్నులలో) సుమారుగా :

(1) 1481
(2) 1586
(3) 1542
(4) 1508

**24.** Which of the following statements are true in connection with the production of crops in India in 2021–22 (Fourth Advance Estimates) ?

A. Telangana was the third largest producer of cotton in India in 2021–22.
B. Uttar Pradesh was the largest producer of total foodgrains in India in 2021–22.
C. Telangana was the largest producer of maize in India in 2021–22.
D. Madhya Pradesh was the second largest producer of wheat in India in 2021–22.

Choose the correct answer :

(1) A, B and D only
(2) C and D only
(3) A, B and C only
(4) A, B, C and D

2021–22 (నాల్గవ ముందస్తు అంచనాలు) లో భారతదేశంలో పంటల ఉత్పత్తికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి సరైనవి ?

A. 2021–22 లో భారతదేశంలో పత్తి ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం మూడవ అతి పెద్ద ఉత్పత్తిదారుగా ఉండింది.
B. 2021–22 లో భారతదేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తిలో ఉత్తర ప్రదేశ్ అతి పెద్ద ఉత్పత్తిదారుగా ఉండింది.
C. 2021–22 లో భారతదేశంలో తెలంగాణ అతి పెద్ద మొక్కజొన్న ఉత్పత్తిదారుగా ఉండింది.
D. 2021–22 లో భారతదేశంలో గోధుమ ఉత్పత్తిలో మధ్య ప్రదేశ్ రెండవ అతిపెద్ద ఉత్పత్తిదారుగా ఉండింది.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A, B మరియు D మాత్రమే
(2) C మరియు D మాత్రమే
(3) A, B మరియు C మాత్రమే
(4) A, B, C మరియు D

ABHYAS IAS ACADEMY
Basics to Brilliance

**25.** Which of the following statements related to agricultural marketing in India are true ?

A. Electronic-National Agricultural Marketing (e-NAM) was launched in 2016.

B. A Central sector scheme named 'Formation and Promotion of 10,000 Farmer Producer Organizations' was launched in 2023.

C. To address the issue of transportation of agricultural produce of farmers, Government of India launched Kisan Rath Mobile App.

D. Through the Agriculture Infrastructure Fund, the Central Government is providing medium term loans only, for post-harvest market infrastructure.

Choose the correct answer :

(1) A and B only
(2) B and C only
(3) A, C and D only
(4) A and C only

భారతదేశంలో వ్యవసాయ మార్కెటింగ్‌కు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?

A. ఎలక్ట్రానిక్ – నేషనల్ అగ్రికల్చర్ మార్కెటింగ్ (e-NAM) ను 2016 లో ప్రారంభించారు.

B. 'ఫార్మేషన్ అండ్ ప్రమోషన్ ఆఫ్ 10,000 ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్' అనే కేంద్ర ప్రభుత్వ పథకాన్ని 2023 లో ప్రారంభించారు.

C. వ్యవసాయదారులకు సంబంధించిన వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సమస్యలను పరిష్కరించటానికి, భారత ప్రభుత్వం కిసాన్ రథ్ మొబైల్ యాప్‌ను ప్రారంభించింది.

D. పంట నూర్పిడి (harvest) తర్వాత అవసరమయ్యే మార్కెట్ మౌలిక వసతుల కొరకు, కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ మౌలిక వసతుల నిధి ద్వారా మధ్యకాలిక ఋణాలను మాత్రమే అందిస్తుంది.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A మరియు B మాత్రమే
(2) B మరియు C మాత్రమే
(3) A, C మరియు D మాత్రమే
(4) A మరియు C మాత్రమే

**26.** Which of the following statements is/are true in relation to the agriculture sector in India ?

A. For 2022–23, the Central Government fixed the agricultural sector credit target at around ₹ 18·5 lakh crore.

B. Central Government launched income support scheme for farmers through Pradhan Mantri Kisan Samman Nidhi in 2021.

C. Pradhan Mantri Fasal Bima Yojana (PMFBY) was launched by the Central Government to address the problems of high premium rates of insurance for agricultural workers.

D. In 2023–24 Union Budget, around ₹ 2 lakh crore was allocated to the agriculture sector.

Choose the correct answer :

(1) A and B only
(2) A only
(3) B and D only
(4) C and D only

భారతదేశ వ్యవసాయ రంగానికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?

A. 2022–23 సంవత్సరానికి గాను, కేంద్ర ప్రభుత్వం సుమారు 18·5 లక్షల కోట్ల రూపాయలను వ్యవసాయ రంగ పరపతి లక్ష్యంగా నిర్ణయించింది.

B. 2021 లో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా కేంద్ర ప్రభుత్వం వ్యవసాయదారుల ఆదాయ మద్దతు పథకాన్ని ప్రారంభించింది.

C. వ్యవసాయ కార్మికుల భీమాకు సంబంధించి ఎక్కువగా ఉన్న ప్రీమియం రేట్ల సమస్యను పరిష్కరించటానికి కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (PMFBY) పథకాన్ని ప్రారంభించింది.

D. 2023–24 కేంద్ర బడ్జెట్‌లో, సుమారు ₹ 2 లక్షల కోట్లను వ్యవసాయ రంగానికి కేటాయించారు.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A మరియు B మాత్రమే
(2) A మాత్రమే
(3) B మరియు D మాత్రమే
(4) C మరియు D మాత్రమే

**27.** Which of the following statements are true in relation to irrigation schemes in India ?

A. With an aim to enhance physical access of water on farms and expand cultivable area under assured irrigation, the Central Government launched Pradhan Mantri Krishi Sinchayee Yojana scheme (PMKSY).

B. Har Khet Ko Pani is a major component of PMKSY.

C. Surface Minor Irrigation scheme is a sub-component of Har Khet Ko Pani.

D. PMKSY was launched by the Central Government during 2013–14.

Choose the correct answer :

(1) C and D only (2) A, C and D only

(3) B and D only (4) A, B and C only

భారతదేశంలో నీటి పారుదల పథకాలకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?

A. వ్యవసాయ భూములకు భౌతికంగా నీళ్ళు అందుబాటులో ఉండే విధంగా చూసి మరియు హామీ ఇవ్వబడిన నీటి పారుదల కింద సాగు విస్తీర్ణం విస్తరించే లక్ష్యంతో, ప్రధాన మంత్రి కృషి సించయీ యోజన (PMKSY) పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది.

B. హర్ ఖేత్ కో పాని అనేది PMKSY లో ఒక ప్రధాన భాగం.

C. ఉపరితల చిన్న నీటి పారుదల పథకం, హర్ ఖేత్ కో పాని పథకం లో ఒక ఉప భాగం.

D. 2013–14 లో కేంద్ర ప్రభుత్వం PMKSY ని ప్రారంభించింది.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) C మరియు D మాత్రమే (2) A, C మరియు D మాత్రమే

(3) B మరియు D మాత్రమే (4) A, B మరియు C మాత్రమే

**28.** Arrange the following crops in ascending order based on the minimum support prices (in ₹ per quintal) of these crops for kharif marketing season 2023–24 :

A. Jowar – hybrid B. Paddy – common C. Maize D. Ragi

Choose the correct answer :

(1) D, B, C, A (2) C, D, B, A (3) B, C, A, D (4) C, B, A, D

2023–24 ఖరీఫ్ మార్కెటింగ్ కాలంలో కనీస మద్ధతు ధరల (రూపాయలలో ప్రతి క్వింటాలుకు) ఆధారంగా క్రింది పంటలను ఆరోహణా క్రమంలో అమర్చుము :

A. జొన్నలు -హైబ్రిడ్ B. వరి - సాధారణ C. మొక్కజొన్న D. రాగులు

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) D, B, C, A (2) C, D, B, A (3) B, C, A, D (4) C, B, A, D

**29.** Which of the following statements is/are true in relation to agriculture labour in India (as per the Annual Periodic Labour Force Survey Report 2021–22 and also broad industry division based on National Industrial Classification – 2008) ?

A. Percentage of male workers in agriculture sector was less than the percentage of female agriculture workers.

B. Around 70% of total agriculture workers were female.

Choose the correct answer :

(1) A only (2) B only (3) Both A and B (4) Neither A nor B

వార్షిక ఆవర్తన కార్మిక శక్తి సర్వే నివేదిక 2021–22 మరియు జాతీయ పారిశ్రామిక వర్గీకరణ – 2008 పై ఆధారపడిన విస్తృత పరిశ్రమల విభజన ప్రకారం, భారతదేశంలో వ్యవసాయ కార్మిక శక్తికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?

A. వ్యవసాయ రంగంలో పురుష కార్మికుల శాతం మహిళా వ్యవసాయ కార్మికుల శాతం కంటే తక్కువగా ఉంది.

B. సుమారుగా 70% వ్యవసాయ కార్మికులు (workers) మహిళలు.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A మాత్రమే (2) B మాత్రమే (3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

ABHYAS IAS ACADEMY Basics to Brilliance

**30.** Which of the following statements related to 'One Nation One Ration Card' is/are true ?

A. There is seamless access to rations across India after its launch.

B. Central Government launched the scheme in the year 2016.

Choose the correct answer :

(1) A only (2) B only (3) Both A and B (4) Neither A nor B

'ఒక దేశం ఒక రేషన్ కార్డ్'కు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది / ఏవి ఒప్పు ?

A. దీనిని ప్రారంభించిన తర్వాత భారతదేశం మొత్తం మీద రేషన్ కార్డు కలిగిన వారు ఎక్కడినుండైనా రేషన్ పొందటానికి ఇబ్బందులు తొలగిపోయినాయి.

B. కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని 2016 లో ప్రారంభించింది.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A మాత్రమే (2) B మాత్రమే (3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

**31.** Which of the following are the pillars of India's Foreign Trade Policy 2023 ?

A. Ease of doing business

B. Emerging areas

C. Export promotion through collaboration

D. Import substitution

E. Incentive to remission

Choose the correct answer :

(1) A, B, C, D and E

(2) A, B, C and E only

(3) B, C and D only

(4) A, D and E only

క్రింది వాటిలో భారతదేశ విదేశీ వాణిజ్య విధానం 2023కు గల మూల స్థంభాలు ఏవి ?

A. సులభంగా వ్యాపారం చేయడం

B. ఉద్భవిస్తున్న అంశాలు/ప్రాంతాలు

C. సహకారం ద్వారా ఎగుమతుల పెంపు

D. దిగుమతుల ప్రత్యమ్నాయం

E. ప్రోత్సాహక ఉపశమనం

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A, B, C, D మరియు E

(2) A, B, C మరియు E మాత్రమే

(3) B, C మరియు D మాత్రమే

(4) A, D మరియు E మాత్రమే

**32.** In India, the Index of Industrial Production is constructed on :

(1) Yearly basis

(2) Quarterly basis

(3) Monthly basis

(4) Weekly basis

భారతదేశంలో, పారిశ్రామిక ఉత్పత్తి సూచీ దీని ఆధారంగా నిర్మిస్తారు :

(1) వార్షిక ప్రాతిపదికన

(2) త్రైమాసిక ప్రాతిపదికన

(3) నెలవారీ ప్రాతిపదికన

(4) వార ప్రాతిపదికన

**33.** Which of the following is true in relation to National Renewal Fund (NRF) ?

(1) It was set up in 1996.

(2) Its operation period was 5 years only.

(3) Financial assistance from NRF has been provided for the Voluntary Retirement Scheme.

(4) It provides financial assistance to public and private sector employees.

జాతీయ పునరుద్ధరణ నిధి (NRF) కి సంబంధించి క్రింది వాటిలో ఏది ఒప్పు ?

(1) దీనిని 1996 లో ఏర్పాటు చేశారు.

(2) దీని అమలు (operation period) కాలం 5 సంవత్సరాలు మాత్రమే.

(3) జాతీయ పునరుద్ధరణ నిధి నుండి విత్త సహాయాన్ని స్వచ్ఛంద పదవీ విరమణ పథకం కొరకు అందిస్తారు.

(4) ప్రభుత్వ రంగ మరియు ప్రయివేటు రంగ ఉద్యోగులకు ఈ నిధి విత్త సహాయం అందిస్తుంది.

ABHYAS IAS ACADEMY Basics to Brilliance

**34.** Which of the following statements is/are correct with regard to the services sector in India as per 'Economy Survey 2021 – 22' ?

A. Majority of the Gross Domestic Product (GDP) was contributed by the services sector in 2019 – 20.

B. Hotels and tourism are a part of the services sector.

C. Defence and public administration are not a part of the services sector.

Choose the correct answer :

(1) A only (2) B only (3) A and B only (4) A, B and C

'ఎకనమిక్ సర్వే 2021 – 22' ప్రకారం భారతదేశంలో సేవల రంగానికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనవి ?

A. 2019 – 20 లో స్థూల దేశీయోత్పత్తిలో (GDP) ఎక్కువ భాగం సేవల రంగం ద్వారా అందించబడింది.

B. హోటల్స్ మరియు పర్యాటకం సేవల రంగంలో ఒక భాగం.

C. సేవల రంగంలో రక్షణ మరియు ప్రభుత్వ పాలన భాగం కావు.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A మాత్రమే (2) B మాత్రమే (3) A మరియు B మాత్రమే (4) A, B మరియు C

**35.** Which of the following statements is/are true with regard to digital services in India ?

A. Jeevan Pramaan is a biometric enabled digital service for pensioners.

B. The Digital India Programme was launched in 2019.

Choose the correct answer :

(1) A only (2) B only (3) Both A and B (4) Neither A nor B

భారతదేశంలో డిజిటల్ సేవలకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?

A. జీవన్ ప్రమాణ్ అనేది పెన్షన్ దారులకు దోహదపడే బయోమెట్రిక్ డిజిటల్ సేవ.

B. డిజిటల్ ఇండియా పథకాన్ని 2019 లో ప్రారంభించారు.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A మాత్రమే (2) B మాత్రమే (3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

**36.** Which of the following statements are true in relation to the industrial policy resolutions in India ?

A. In India, the First Industrial Policy Resolution was announced in 1948.

B. In 1948 Industrial Policy Resolution, it was stated that arms and ammunition, atomic energy and railway transport would be the monopoly of the Central Government.

C. Another industrial policy resolution was announced in 1956.

D. In the Second Industrial Policy Resolution, all industries have been classified under five categories.

Choose the correct answer :

(1) B, C and D only (2) A, B and C only

(3) A, B and D only (4) A and D only

భారతదేశంలో పారిశ్రామిక విధాన తీర్మానాలకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?

A. భారతదేశంలో, మొదటి పారిశ్రామిక విధాన తీర్మానాన్ని 1948 లో ప్రకటించారు.

B. ఆయుధాలు మరియు మందుగుండు, అణుశక్తి మరియు రైల్వే రవాణా కేంద్ర ప్రభుత్వ ఏకస్వామ్యంగా ఉంటాయని 1948 పారిశ్రామిక విధాన తీర్మానంలో చెప్పటం జరిగింది.

C. ఇంకొక పారిశ్రామిక విధాన తీర్మానాన్ని 1956 లో ప్రకటించడం జరిగింది.

D. రెండవ పారిశ్రామిక విధాన తీర్మానంలో పరిశ్రమలన్నింటినీ ఐదు తరగతులుగా వర్గీకరించారు.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) B, C మరియు D మాత్రమే (2) A, B మరియు C మాత్రమే

(3) A, B మరియు D మాత్రమే (4) A మరియు D మాత్రమే

ABHYAS IAS ACADEMY Basics to Brilliance

**37.** Which of the following statements are true in relation to Micro, Small and Medium Enterprises (MSMEs) in India ?

A. Udyam Portal was launched by the Central Government for registration of MSMEs.
B. Samadhaan Portal was launched by the Central Government for filing of grievances by MSMEs.
C. Central Government created a sub-portal within Samadhaan Portal for reporting the dues and monthly payments to MSMEs.
D. With the help of Udyam Portal, in 2021–22, more than 60 lakh MSMEs registered.

Choose the correct answer :

(1) A, B and C only (2) B and D only
(3) A and C only (4) A, C and D only

భారతదేశంలో సూక్ష్మ, చిన్నతరహా మరియు మధ్య తరహా పరిశ్రమలకు (MSMEs) సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?

A. MSME ల నమోదు కొరకు కేంద్ర ప్రభుత్వం ఉద్యమ్ పోర్టల్ (Udyam Portal) ను ప్రారంభించింది.
B. MSME లు తమ ఇబ్బందులను (grievances) తెలియ చేయటానికి కేంద్ర ప్రభుత్వం సమాధాన్ పోర్టల్ ను ప్రారంభించింది.
C. MSME లు నెలవారీ చెల్లించవలసిన మొత్తాలు మరియు MSME లకు రావలసిన నెలవారీ మొత్తాలను నివేదించటానికి సమాధాన్ పోర్టల్ లో ఒక ఉప పోర్టల్ ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.
D. ఉద్యమ్ (Udyam) పోర్టల్ సహాయంతో, 2021–22 కాలంలో, 60 లక్షల కంటే ఎక్కువ MSME లు నమోదు కాబడ్డాయి.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A, B మరియు C మాత్రమే (2) B మరియు D మాత్రమే
(3) A మరియు C మాత్రమే (4) A, C మరియు D మాత్రమే

**38.** Arrange the following development finance institutions on the basis of their year of establishment :

A. Industrial Development Bank of India (IDBI)
B. Industrial Investment Bank of India (IIBI)
C. Industrial Credit and Investment Corporation of India (ICICI)
D. Industrial Finance Corporation of India (IFCI)

Choose the correct answer :

(1) D, A, B, C (2) C, B, A, D (3) D, C, A, B (4) B, C, D, A

క్రింది అభివృద్ధి విత్త సంస్థలను అవి స్థాపించబడిన సంవత్సరాల ఆధారంగా అమర్చుము :

A. భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు (IDBI)
B. భారత పారిశ్రామిక పెట్టుబడి బ్యాంకు (IIBI)
C. భారత పారిశ్రామిక పరపతి మరియు పెట్టుబడి కార్పొరేషన్ (ICICI)
D. భారత పారిశ్రామిక విత్త కార్పొరేషన్ (IFCI)

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) D, A, B, C (2) C, B, A, D (3) D, C, A, B (4) B, C, D, A

**39.** Match the following mega clusters with the place of their location :

| *Mega Cluster* | | *Location* |
|---|---|---|
| A. Jewellery cluster | I. | Bhiwandi |
| B. Handloom cluster | II. | Chennai |
| C. Leather cluster | III. | Ludhiana |
| D. Powerloom cluster | IV. | Mumbai |
| | V. | Varanasi |

Choose the correct answer :

(1) A-IV; B-V; C-II; D-I (2) A-I; B-V; C-IV; D-III
(3) A-IV; B-III; C-V; D-I (4) A-III; B-I; C-II; D-IV

క్రింది మెగా క్లస్టర్లను వాటిని ఏర్పాటు చేసిన ప్రదేశంతో జతపరచండి :

| *మెగా క్లస్టర్* | | *ప్రదేశం* |
|---|---|---|
| A. జువెలరీ క్లస్టర్ | I. | భివాండీ |
| B. చేనేత క్లస్టర్ | II. | చెన్నై |
| C. లెదర్ (తోలు) క్లస్టర్ | III. | లూధియానా |
| D. పవర్‌లూమ్ క్లస్టర్ | IV. | ముంబై |
| | V. | వారణాసి |

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A-IV; B-V; C-II; D-I (2) A-I; B-V; C-IV; D-III
(3) A-IV; B-III; C-V; D-I (4) A-III; B-I; C-II; D-IV

ABHYAS IAS ACADEMY Basics to Brilliance

**40.** Consider the following :

*Assertion (A) :* The liberalisation of the Indian economy in 1991 unleashed competitive markets.

*Reason (R) :* Compulsory licensing for the production of certain security and strategic related commodities was one of the salient features of 1991 Industrial Policy Resolution.

Choose the correct answer :

(1) Both (A) and (R) are true and (R) is the correct explanation of (A).

(2) Both (A) and (R) are true, but (R) is not the correct explanation of (A).

(3) (A) is true, but (R) is false.

(4) (A) is false, but (R) is true.

క్రింది వ్యాఖ్యలను పరిగణించండి :

*ధృవీకరణ (A) :* భారత ఆర్థిక వ్యవస్థలో 1991 లో మొదలైన సరళీకరణ పోటీ మార్కెట్ లకు దారితీసింది.

*కారణం (R) :* భద్రత మరియు వ్యూహాత్మక సంబంధిత వస్తువుల ఉత్పత్తికి తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలి అనేది 1991 పారిశ్రామిక విధాన తీర్మానంలో ఒక ప్రధాన అంశం.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) (A) మరియు (R) రెండూ ఒప్పు మరియు (A) కు (R) సరియైన వివరణ.

(2) (A) మరియు (R) రెండూ ఒప్పు, కాని (A) కు (R) సరియైన వివరణ కాదు.

(3) (A) ఒప్పు, కాని (R) తప్పు.

(4) (A) తప్పు, కాని (R) ఒప్పు

**41.** Match the following five year plans of India with their objectives/focus :

| | *Five Year Plan* | | *Objective / Focus* |
|---|---|---|---|
| A. | Eleventh Plan | I. | Agriculture |
| B. | Ninth Plan | II. | Faster and more inclusive growth |
| C. | Fifth Plan | III. | Growth with social justice and equality |
| D. | Second Plan | IV. | Rapid industrialisation |
| | | V. | Removal of poverty |

Choose the correct answer :

(1) A-V; B-III; C-I; D-IV

(2) A-II; B-III; C-V; D-IV

(3) A-II; B-V; C-IV; D-III

(4) A-III; B-II; C-V; D-IV

భారతదేశ పంచవర్ష ప్రణాళికలను వాటి ఉద్దేశాలతో/దృష్టి సారించిన అంశాలతో జతపరచండి :

| | *పంచవర్ష ప్రణాళిక* | | *ఉద్దేశం/దృష్టి సారించిన అంశం* |
|---|---|---|---|
| A. | పదకొండవ ప్రణాళిక | I. | వ్యవసాయం |
| B. | తొమ్మిదవ ప్రణాళిక | II. | త్వరితగతిన మరియు అధిక సమ్మిళిత వృద్ధి |
| C. | ఐదవ ప్రణాళిక | III. | సామాజిక న్యాయం, సమానత్వంతో కూడిన వృద్ధి |
| D. | రెండవ ప్రణాళిక | IV. | త్వరితగతిన పారిశ్రామికీకరణ |
| | | V. | పేదరిక నిర్మూలన |

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A-V; B-III; C-I; D-IV

(2) A-II; B-III; C-V; D-IV

(3) A-II; B-V; C-IV; D-III

(4) A-III; B-II; C-V; D-IV

ABHYAS IAS ACADEMY Basics to Brilliance

**42.** Which of the following statements are true in relation to five year plans of India ?

A. First Five Year Plan was launched in 1951.

B. First Five Year Plan was a successful plan.

C. The Third Five Year Plan was a total failure in reaching the targets laid down at the beginning of the Plan.

D. Annual plans were implemented for the period 1965 – 1969.

Choose the correct answer :

(1) A and B only (2) A, C and D only

(3) B and C only (4) A, B and C only

భారతదేశ పంచవర్ష ప్రణాళికలకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?

A. మొదటి పంచవర్ష ప్రణాళికను 1951 లో ప్రారంభించారు.

B. మొదటి పంచవర్ష ప్రణాళిక ఒక సఫలీకృతమైన ప్రణాళిక.

C. మూడవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభంలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించటంలో పూర్తిగా విఫలమైంది.

D. 1965 – 1969 కాలానికి వార్షిక ప్రణాళికలను అమలు పరచటం జరిగింది.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A మరియు B మాత్రమే (2) A, C మరియు D మాత్రమే

(3) B మరియు C మాత్రమే (4) A, B మరియు C మాత్రమే

**43.** Which of the following statements is/are true in relation to five year plans in India ?

A. For the period 1978–82, Rolling Plan was implemented.

B. The final draft of Fifth Five Year Plan was prepared by Prof. K.N. Raj.

Choose the correct answer :

(1) A only (2) B only (3) Both A and B (4) Neither A nor B

భారతదేశంలో పంచవర్ష ప్రణాళికలకు సంబంధించి క్రింది వాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?

A. 1978–82 కాలానికి నిరంతర ప్రణాళికను అమలు పరచటం జరిగింది.

B. ఐదవ పంచవర్ష ప్రణాళిక యొక్క అంతిమ ప్రతి (final draft) ని ప్రొ. కె.ఎన్. రాజ్ తయారు చేశాడు.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A మాత్రమే (2) B మాత్రమే (3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

**44.** Which of the following statements are true in relation to NITI Aayog ?

A. It was set up in 2015.

B. Prime Minister of India acts as the Chairman of NITI Aayog.

C. It serves as a think tank of the government.

D. NITI Aayog aims to foster co-operative socialism among the states.

Choose the correct answer :

(1) B and C only (2) C and D only

(3) A and D only (4) A, B and C only

నీతి ఆయోగ్‌కు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?

A. దీనిని 2015 లో ఏర్పాటు చేశారు.

B. భారత ప్రధాన మంత్రి నీతి ఆయోగ్‌కు ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు.

C. ప్రభుత్వం యొక్క నిపుణుల సమూహం (think tank) గా నీతి ఆయోగ్ పనిచేస్తుంది.

D. రాష్ట్రాల మధ్య సహకార సామ్యవాదాన్ని పెంపొందించటం నీతి ఆయోగ్ యొక్క ఉద్దేశం.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) B మరియు C మాత్రమే (2) C మరియు D మాత్రమే

(3) A మరియు D మాత్రమే (4) A, B మరియు C మాత్రమే

ABHYAS IAS ACADEMY Basics to Brilliance

**45.** Match the following pillars of NITI Aayog with their relation :

| | *Pillar name* | | *Relation* |
|---|---|---|---|
| A. | Pro-people | I. | Involvement of Citizenry |
| B. | Transparency | II. | Women in all aspects |
| C. | Equality | III. | Opportunity for the youth |
| D. | Participation | IV. | Fulfilling societal and individual aspirations |
| | | V. | Responsive government |

Choose the correct answer :

(1) A-III; B-V; C-I; D-IV
(2) A-II; B-III; C-V; D-I
(3) A-IV; B-V; C-III; D-I
(4) A-I; B-IV; C-III; D-II

క్రింది నీతి ఆయోగ్ స్తంభాల (pillars) ను అవి దేనికి సంబంధించినవో, వాటితో జత పరచుము :

| | *స్తంభం పేరు* | | *సంబంధం* |
|---|---|---|---|
| A. | ప్రజల-అనుకూల | I. | పౌరుల భాగస్వామ్యం |
| B. | పారదర్శకత | II. | అన్ని అంశాలలో మహిళలు |
| C. | సమానత్వం | III. | యువతకు అవకాశం |
| D. | పాల్గొనడం | IV. | సామాజిక మరియు వైయక్తిక ఆకాంక్షలు నెరవేర్చటం |
| | | V. | ప్రతిస్పందించే ప్రభుత్వం |

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A-III; B-V; C-I; D-IV
(2) A-II; B-III; C-V; D-I
(3) A-IV; B-V; C-III; D-I
(4) A-I; B-IV; C-III; D-II

**46.** Arrange the following deficits as % of GDP related to Union Budget 2022–23 (Budget estimates) in descending order :

A. Revenue deficit
B. Primary deficit
C. Fiscal deficit
D. Effective revenue deficit

Choose the correct answer :

(1) C, D, B, A
(2) A, C, D, B
(3) C, A, B, D
(4) B, A, C, D

2022–23 (బడ్జెట్ అంచనాలు) కేంద్ర బడ్జెట్ అంచనాలకు సంబంధించి స్థూల దేశీయోత్పత్తిలో క్రింది లోటు (deficits) శాతాన్ని అవరోహణా క్రమంలో అమర్చుము :

A. రెవెన్యూ లోటు
B. ప్రాథమిక లోటు
C. ద్రవ్య లోటు (fiscal deficit)
D. సార్థక రెవెన్యూ లోటు

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) C, D, B, A
(2) A, C, D, B
(3) C, A, B, D
(4) B, A, C, D

**47.** Which of the following is ***not*** a priority of 2023–24 Union Budget ?

(1) Inclusive development
(2) Green growth
(3) Infrastructure and investment
(4) Export promotion

క్రింది వాటిలో ఏది 2023–24 కేంద్ర బడ్జెట్ యొక్క ప్రాధాన్యతాంశం ***కాదు*** ?

(1) సమ్మిళిత అభివృద్ధి
(2) హరిత వృద్ధి
(3) మౌలిక వసతులు మరియు పెట్టుబడి
(4) ఎగుమతుల ప్రోత్సాహం

ABHYAS IAS ACADEMY Basics to Brilliance

**48.** Which of the following statements are ***not*** true in relation to Fiscal Responsibility and Budget Management (FRBM) Act ?

A. The Act became effective from $5^{th}$ July, 2004.
B. This Act was notified by the government in 2002.
C. This Act stipulated the elimination of revenue deficit by 2014.
D. As per this Act, with the beginning of financial year 2006–07, the annual reduction in fiscal deficit must be at least 0·5%.

Choose the answer :

(1) A, B, C and D (2) B and D only
(3) A and C only (4) B, C and D only

కోశ బాధ్యత మరియు బడ్జెట్ నిర్వహణ (FRBM) చట్టానికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు **కావు** ?

A. ఈ చట్టం జూలై 5, 2004 నుండి అమలు (effective) లోకి వచ్చింది.
B. ఈ చట్టాన్ని భారత ప్రభుత్వం 2002 లో ప్రకటించింది (notified).
C. 2014 వరకు రెవెన్యూ లోటు లేకుండా చూడాలని ఈ చట్టంలో నిర్దేశించటం జరిగింది.
D. ఈ చట్టం ప్రకారం, 2006–07 ఆర్థిక సంవత్సరం ప్రారంభంనుండి, ద్రవ్య లోటు (fiscal deficit) లో వార్షిక తగ్గుదల తప్పనిసరిగా కనీసం 0·5% గా ఉండాలి.

సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A, B, C మరియు D (2) B మరియు D మాత్రమే
(3) A మరియు C మాత్రమే (4) B, C మరియు D మాత్రమే

**49.** Which of the following statements are true in relation to $15^{th}$ Finance Commission ?

A. For horizontal devolution, income distance criterion was given more than 40% weightage.
B. For horizontal devolution, tax and fiscal efforts were given less than 3% weightage.
C. C. Rangarajan was the Chairman of this Commission.
D. The recommendations of this Commission are applicable from 2022 to 2028.

Choose the correct answer :

(1) A, C and D only (2) A and B only
(3) B, C and D only (4) A, B, C and D

15 వ ఆర్థిక సంఘానికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?

A. సమాంతర పన్ను పంపిణీకి సంబంధించి, ఆదాయ దూరం ప్రమాణానికి (income distance criterion) 40% కంటే ఎక్కువ ప్రాధాన్యం (weightage) ఇవ్వటం జరిగింది.
B. సమాంతర పన్ను పంపిణీకి సంబంధించి, పన్ను మరియు కోశ ప్రయత్నాలకు 3% కంటే తక్కువ ప్రాధాన్యం ఇవ్వటం జరిగింది.
